www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 15 ఏప్రిల్ 2024
8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ








# వేటకు విరామం

- నేటి నుంచి జూన్ 14 వరకు సముద్రంలో చేపలవేటపై నిషేధం
- తీరానికే పరిమితం కానున్న 6 వేల బోట్లు
- 70 వేల మంది మత్స్యకారులు ఉపాధికి దూరం


ఉప్పాడ తీరంలో నిలిచిన బోట్లు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

నేటి నుంచి జూన్14 అర్ధరాత్రి వరకు సముద్రంలో చేపల వేట నిషేధం అమల్లో ఉంటుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో 45 రోజులు మాత్రమే ఉన్న వేట నిషేధ కాలాన్ని రెండు నెలలకు పెంచారు. నానాటికీ చేపల ఉత్పత్తి తగ్గిపోవడం, వివిధ కారణాల వల్ల మత్స్యసంపద నశించిపోయిన నేపథ్యంలో వేట నిషేధాన్ని 61 రోజులకు పొడిగించారు. దీంతో మోటారు బోట్లు, మెకనైజ్డ్, ఇంజిన్ బోట్లను సముద్రంలోకి అనుమతి ఉండదు. సంప్రదాయ తెప్పలపై వేటకు మాత్రమే అనుమతి ఉంది.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యు.కొత్తపల్లి, తొండంగి, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, ఐ.పోలవరం, తాళ్లరేవు, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, అల్లవరం, సఖినేటిపల్లి తదితర మండలాల్లో వేట నిషేధ కారణంగా 6 వేలు బోట్లు తీరానికి పరిమితం కానున్నాయి. జిల్లాలో ప్రత్యక్షంగా 40 వేల కుటుంబాలు సముద్రంలో చేపల వేటపై ఆధారపడి ఉన్నాయి. పరోక్షంగా మరో 30 వేల కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. యు.కొత్తపల్లి మండలంలో ఉప్పాడ, సుబ్బంపేట మాయాపట్నం, అమీనాబాద్, మూలపేట, కోనపాపపేట, శ్రీరాంపురం, పొన్నాడ తదితర ప్రాంతాల గ్రామాలకు చెందిన సముద్రంపై వేటాడే మత్స్యకార బోట్లు ఉన్నాయి. వేట నిషేధ కారణంగా15 వందల బోట్లు తీరానికి పరిమితం కానున్నాయి. ఈ బోట్లపై మండలంలో ఆధారపడి జీవిస్తున్న 11 వేల కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నారు. గత ప్రభుత్వం నిషేధ సమయంలో మత్స్యకారునికి రూ.4వేలు మాత్రమే పరిహారంగా అందజేసింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రూ.4 వేల పరిహారాన్ని రూ.10 వేలకు పెంపుదల చేసింది. ఈ నేపథ్యంలో వేట సాగించే ఒక్కొక్క మత్స్యకారుడికి రూ.10 వేలు చొప్పున ఏడాదికి యు.కొత్తపల్లి మండలానికి పరిహారం కింద సుమారు రూ.8 కోట్లును ప్రభుత్వం బ్యాంకు ఖాతాలకు జమ చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో 6 వేల బోట్లు గాను, ఒక్కొక్క మత్స్యకారుడికి రూ.10 వేలు చొప్పున సుమారు రూ.45 కోట్లు పరిహారంగా చెల్లించాల్సి ఉంది.

**పరిహారం పొందాలంటే..**

రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ బుక్, బోటు రిజిస్ట్రేషన్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. అదేవిధంగా వేటకు వెళ్లే మత్స్యకారులకు కలర్ కోడ్, లైఫ్ జాకెట్‌తోపాటు, బోటుపై వెళ్లే అన్ని పరికరాలు తప్పని సరిగా ఉండాల్సిందే. బోటు పైభాగంలో పసుపురంగు, నీటి భాగంలో నీలం రంగు బోటుకు ఉండాలి. లేకుంటే ప్రభుత్వం అందించే సాయానికి అర్హతను కోల్పోతారు. బోట్లపై వివరాలను సేకరించేందుకు ప్రభుత్వ బృందాలు క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తానయని మత్స్యశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.

**ఉపాధి కోల్పోతున్న 70 వేల మంది..**

చేపల వేట నిషేధం అమల్లో ఉండటంతో జిల్లాలో 70 వేల మంది ఉపాధి కోల్పోతున్నారు. మత్స్య సంపదపై ఆధారపడి జీవనం సాగించే వారు చాలామంది ఉన్నారు. వేటకు వెళ్లిన మత్స్య కారులు కొందరైతే, వాటిని కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేసే వారు మరికొందరు. ఉమ్మడి జిల్లాలో 13 మండలాల్లో 30 జట్టీలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో జెట్టీల వద్ద కొందరు చేపలు ఎండబెట్టి వ్యాపారం సాగిస్తారు. కొన్నిచోట్ల మత్స్యకార మహిళలు చేపలు కొనుగోలు చేసి పల్లెల్లో అమ్ముకుంటూ 2లో..


కళాకారులతో కలెక్టర్ మాధవీలత


## కళలను భావితరాలకు అందించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

దేశ సంప్రదాయ కళలను భావితరాలకు అందించాలని కలెక్టర్ డాక్టర్ మాధీలత అన్నారు. ఆదివారం కలెక్టర్ విడిది కార్యాలయ సమావేశ మందిరంలో 'కళా దీక్షా' గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. నేటి యువత మన జాతీయ సంస్కృ ప్రతిబింబంగా నిలిచే కళా రీతులను ప్రోత్సహించే విధంగా ఆయా కళా రీతులను నేర్చుకునే ప్రయత్నం చేయడం స్వాగతీయమన్నారు. ఆ క్రమంలో పిల్లలలోని అభిరుచిని గుర్తించి ప్రోత్సాహం అందిస్తున్న గురువులు, తల్లితండ్రులు చొరవను కలెక్టర్ ప్రశంసించారు. గురు శిష్య పరంపరను కొనసాగించే ప్రయత్నంలో భాగంగా కళ దీక్ష వార్షిక కార్యక్రమాన్ని పురస్కరించుకుని హరికథ ప్రాచుర్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించటానికి నిర్వహిస్తున్న ఏడాది శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారని కూచిపూడి నాట్య గురు కళారత్న డాక్టర్ ఎస్‌పి.భారతీ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గురువులని దుశ్శాలువాతో కలెక్టర్ సన్మానించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుండి హరికథకు చెందిన శ్రీమతి పురాణం విజయలక్ష్మి, సహా గురు రమాదేవి, కూచిపూడి నాట్యకారిణి డాక్టర్ ఎస్‌పి.భారతి, సుదర్శన్‌లని సన్మానించి, అనంతరము శిక్షణా తరగతులు హాజరవుతున్న చిన్నారులను కలెక్టర్ మాధవీలత అభినందించారు.


పుట్టగొడుగుల్లా ఆర్‌ఓ ప్లాంట్లు 7లో

### కార్టూ'నిజం'




# పిఒలు, ఎపిఒల శిక్షణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సోమవారం పిఒలు, ఎపిఒల శిక్షణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని జెసి తేజ్‌భరత్ తెలిపారు. ఆదివారం కవలగొయ్య ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో ఏర్పాట్లపై శిక్షణ ఇచ్చే ఎంఎల్‌టిలతో ఆయన ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహణపై అవగాహన కల్పించడం కోసం సమావేశం నిర్వహించామన్నారు. ఏప్రిల్ 15న 335 మంది పిఒలు, 443 మంది ఎపిఒలు, రిజర్వ్ స్టాఫ్‌తో కలిపి 774 మంది ఎన్నికల సిబ్బందికి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో మొదటి దశ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనికి తప్పని సరిగా అందరూ హాజరవ్వాలన్నారు. అదే సమయంలో వారి నుంచి ఫారం-12 లను కూడా స్వీకరిస్తామన్నారు. ఇందు కోసం గ్రామ రెవెన్యూ అధికారులకు సూచనలు ఇచ్చారు. శిక్షణా తరగతులకు హాజరయ్యే ఎన్నికల అధికారులు, సహాయ అధికారులు శిక్షణ స్థలం చిరునామా సులభతరంగా తెలుసుకునేందుకు మార్గంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఇవిఎంలకు ఇన్‌ఛార్జిగా నియమించిన గ్రామ సర్వేయర్లకు తగిన సూచనలు అందించారు. శిక్షణ ఇచ్చే క్రమంలో తీసుకోవాల్సిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. ఇతర అనుబంధ విధులు నిర్వహించే సిబ్బంది ఎపిక్ వెరిఫికేషన్ బృందాలు, డిజిటల్ అసిస్టెంట్ల విధులు, బాధ్యతలపై సూచనలు ఇచ్చారు. శిక్షణ అనంతరం ఎన్నికల నిర్వహణపై మూల్యాంకన పరీక్షలో అధికారులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సాయిబాబు, రూరల్ తహశీల్దార్ వైకెవి.అప్పా రావు, కడియం తహశీల్దార్ బి.రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.


శిక్షణపై అవగాహన కల్పిస్తున్న జెసి తేజ్‌భరత్

ముమ్మరంగా వరి కోతలు 8లో

సమాజ శ్రేయస్సే సాహిత్యం లక్ష్యము 3లో

అగ్నిప్రమాదంలో మూడిళ్లు దగ్ధం 3లో



జంబూపట్నంలో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

## చదువుల్లో ఉన్నతంగా రాణించాలి

**ప్రజాశక్తి - కోరుకొండ**

అంబేద్కర్ స్ఫూర్తితో చదువుల్లో ఉన్నతంగా రాణించేలా కృషి చేయాలని డిఎస్‌పి కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని జంబుపట్నంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసరావు మాట్లాడారు. ఎటువంటి సౌకర్యాలు లేని పరిస్థితుల్లోనూ ఎన్నో కష్టాలను అనుభవించి, అవమానాలను భరించి ప్రపంచ మేథావిగా ఎదిగిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దేలా కృషి చేయా లన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ఈతకొట్టు గిరిబాబు అధ్యక్షత వహించారు. అనంతరం అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉల్లి అప్పన్నదొర, ఎంపిటిసి మాజీ సభ్యులు చల్లారావు, గ్రామ పెద్దలు ఈతకొట్టు ఎజ్రా, మాజీ సర్పంచ్ ఈతకొట్టు చినబాబు, నవభక్తుల రాంబాబు, యూత్ ప్రెసిడెంట్ తంబి, ఈత కొట్టు రిచ్, సొసైటీ ప్రెసిడెంట్ ఈతకొట్టు అన్నవరం, కర్రి చిన్నయ్య, నాంబత్తుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై దాడి పిరికిబంద చర్య

**ప్రజాశక్తి- గోకవరం**

సిఎం జగన్‌పై జరిగిన దాడి పిరికిబంద చర్యని ఇది ప్రతిపక్షాల కుట్రలో భాగంగా భావించాలని వైసిపి ఎస్‌సి సెల్ ఉభయగోదావరి జిల్లాల జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల్లో జగన్మోహన్ రెడ్డికి ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయన్నారు. జగన్‌పై కుట్ర పన్ని భౌతికంగా అడ్డు తొలగించుకోవాలని భావిస్తున్నట్లు ఈ దాడిని బట్టి అర్థమవుతుందన్నారు. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నాయకులైన చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు సభల్లో జగన్‌పై చేస్తున్న వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టాలన్నారు.

## అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ప్రజాశక్తి - తాళ్లపూడి**

నేటి యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని స్పెషల్ బ్రాంచ్ కొవ్వూరు డిఎస్‌పి ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని వేగేశ్వరపురంలో జరిగిన అంబేద్కర్ జయంతిలో పాల్గొన్నారు. వేగేశ్వరపురం, బల్లిపాడు గ్రామాలకు చెందిన యువతకు వాలీబాల్, షటిల్ కిట్లనుఅందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డిఎస్పి సిహెచ్.రామారావు, సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాస్ మెటల్ షాప్ ప్రారంభం

**ప్రజాశక్తి - పెరవలి**

మండలంలోని అజ్జరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన సత్తి భాస్కర్ రెడ్డి, బ్రాస్ ఐటమ్స్ షాప్‌ను ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు ఆదివారం ప్రారంభించారు. అనంతరం కాకరపర్రు గ్రామం మెయిన్ రోడ్‌లో అయ్యప్ప దీక్షా మందిరంలో అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట సర్పంచులు గారపాటి నాగ సుధ, గుబ్బల ఆదిలక్ష్మి, వైసిపి రాష్ట్ర నాయకులు కుందుల భూపతి, ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, జడ్‌పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజాని, పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో ఇంటింటా ప్రచారం

**ప్రజాశక్తి - పెద్దాపురం**

మండలంలోని వాలు తిమ్మాపురం గ్రామంలో టిడిపి ఆద్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ, టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, నాయకులు నిమ్మకాయల రంగనాగ్ పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు అంబేద్కర్

## జయంతి వేడుకల్లో వక్తలు

**ప్రజాశక్తి - యంత్రాంగం**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆదర్శనీయుడు అని, ఆయన బాటలో నేటి యువత పయనించాలని, రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జిల్లాలో అంబేద్కర్ జయంతని ఆదివారం ఘనంగా నిర్వహించారు. **రాజమహేంద్రవరం** కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ మాధవీలత, జెసి తేజ్ భరత్, డిఆర్ఓ నరసింహులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ అంబేద్కర్ మార్గదర్శకాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆయన ఆలోచనా విధానాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి కమిషనర్ కె.దినేష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలంతా స్వేచ్ఛగా జీవించడానికి, స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడానికి రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన ఆలోచనలను ఆశయాలను యువతకు అందించాల్సిన కర్తవ్యం అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ పి.రామారావు, ఇఇ మదర్షాఅలీ, మున్సిపల్ హెల్త్ అధికారి ఎ.వినూత్న తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్, ఇవిఎస్ఆర్.ప్రసాదరావు, పి.విజయగౌరి, రమేష్ బాబు, దయానిధి , ప్రకాశరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిల్ డాక్టర్ ఆర్‌కె.రామచంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులిర్పంచారు. ప్రిన్సిపల్ శ్రీశైల శాస్త్రి, అకడమిక్ సెల్ సమన్వయ కర్త డాక్టర్ బి.సంజీవ్, ఎన్‌ఆర్‌సి సమన్వయకర్త సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

13 రోజులుగా నిరవధిక సమ్మె లో ఉన్న రాజమండ్రి ఆంధ్రా పేపర్ మిల్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు నివాళి అర్పిస్తున్న కార్మిక ఐక్య పోరాట కమిటీ నాయకులు

**పెరవలి** మండలం అజ్జరంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెరవలి సెంటర్‌లో బిఎస్‌పి అభ్యర్థి గుమ్మపు చిత్రసేన్ పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. పలుచోట్ల అన్నదానాలు జరిగాయి. ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, జడ్‌పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజాని, వైసిపి రాష్ట్ర నాయకులు కుందుల భూపతి, భావన మధు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలంలో పలుగ్రామాల్లో జరిగిన అంబేద్కర్‌జయంతి వేడుకల్లో ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పైడిమెట్టలో జగజ్జీవన్ సమాఖ్య యూత్ ఆధ్వర్యంలో పక్కిలంకలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో పెద్దేవంలో సమతా యూత్ ఆధ్వర్యంలో తాళ్లపూడిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. **కొవ్వూరు** రూరల్, పట్టణంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గం కార్యాలయంలో అసెంబ్లీ అభ్యర్థి అరిగెల అరుణకుమారి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం సాయిబాబా, కొణిదెల శ్రీనివాస్, బోనిగే రాంబాబు, మట్టా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. పంగిడి గ్రామంలో మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు 15 పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 15 కేజీల బియ్యం ప్యాకెట్లు అందంచారు. ఈ కార్యక్రమంలో కంచుమర్తి బాలాశంకరరావు, పెరుగు శివ, కొప్పాక విజయకుమార్ పాల్గొన్నారు. 4వ వార్డులో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బొంతా శ్యామ్ రవి ప్రకాష్ అధ్యకతన జరిగిన కార్యక్రమంలో మాజీ పోలీస్ అధికారి పివి.సునీల్‌కుమార్ పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరం లో అంబేద్కర్ కల్చరల్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ మెండే వెంకటరావు, టిడిపి నాయకులు గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. భారీ కేకు కట్ చేసి పంచారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధాన రహదారిపై ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. తాడిపర్రు, వెలగదుర్రు గ్రామాలలో అన్న సమారాధన నిర్వహించారు. చివటంలో ఎంపిటిసి వేముల వెంకట సత్యనారాయణ, అంబేద్కర్ యూనియన్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **నల్లజర్ల** అంబేద్కర్ కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిఐ దుర్గాప్రసాద్, డిటి తహశీల్దార్ కిషోర్ కుమార్, సర్పంచ్ పల్లి జ్యోతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు బొందల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సిఐ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. **చాగల్లు**లో రేడియో సెంటర్ వీధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి అభ్యర్థి తలారి వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఎంపిటిసి సభ్యులు ఉన్నమట్ల విజయ కుమారి, వైసిపి మండల అధ్యక్షులు సిహెచ్.దుర్గామల్లేశ్వరరావు పాల్గొన్నారు. **నిడదవోలులో** ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఎంఎల్‌ఎ జిఎస్.నాయుడు, ఆయన తనయుడు జి.వరుణ్‌సాయి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అనంతరం సంత మార్కెట్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ,వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులిర్పంచారు. **గోకవరం** మండలం రంపఎర్రంపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వాలీబాల్ టోర్నీ విజేతలకు బహుమతులు అందించారు. **కడియం** మండలం పొట్టిలంకలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క వెంకట రత్న రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నక్కా చంటిబాబు, బి.సత్తిబాబు, ఎస్.చంటి, ఆర్.ఏసు, నక్కా ఆనంద్‌కుమార్, పి.శివ పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలంలో దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. భారత్ బచావో గోదావరి జిల్లాల కార్యదర్శి ఎస్కే మస్తాన్ మాట్లాడుతదితరులు మాట్లాడారు. బంగారయ్య, శ్రీను, సత్యనారాయణ ఆదాం తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పేపరుమిల్లు కార్మికులు



నిడదవోలులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న జువ్వల రాంబాబు



రాజమహేంద్రవరంలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

## వేటకు విరామం

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి పొందుతారు. మరికొందరు మత్స్యకార మహిళలు మార్కెట్లలో చేపలు విక్రయాలు చేస్తుంటారు. వీరితోపాటు ఐస్ అమ్మకందారులు, లారీలు, ఆటోలు, వేట చేపల పాటదారులు మత్స్య సంపదపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వీరంతా కూడా ఈ రెండు నెలలు ఉపాధి కోల్పోతున్నారు.

**ప్రారంభం కాని ఎన్యూమరేషన్ ప్రక్రియ**

వేట నిషేధ సమయంలోనే ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు పరిహారం అందించేందుకు ముందుగా లబ్దిదారుల గుర్తింపు తప్పనిసరి. ప్రతి ఏడూ ఈ పాటికే ఎన్యూమరేషన్ ప్రక్రియను అధికారులు చేపట్టేవారు. అయితే అ ఏడాది ఎన్నికల నేపథ్యలో ఇంకా ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం కాలేదు. దీంతో మత్స్యకారుల్లో ఆందోళన నెలకొంది. ఎలక్షన్ కమిషన్‌కు నివేదిక అందించామని, కమిషన్ ఉత్తర్వుల మేరకు చర్యలు చేపడతామని అధికారులు చెబుతున్నారు. ఉపాధితో ముడిపడి ఉన్నందున కమిషన్ నుంచి సానుకూల ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**పరిహారం సకాలంలో అందించాలి**

వేట నిషేధం ఈనెల15 నుంచి ప్రారంభం కానుంది. కాబట్టి ఇటువంటి పరిస్థితిలో 15వ తేదీ ఉదయాన్నే ప్రభుత్వం ద్వారా మత్స్యకారులకు అందజేసే రూ.10వేల సాయాన్ని అందించాలని కోరుతున్నారు. అధికారులు, నాయకులు స్పందించి పరిహారం తక్షణం అందజేసే విధంగా సహకరించాలని గంగపుత్రులు కోరుతున్నారు.

**వేట నిషేధ సమయాన్ని సక్రమంగా పాటించండి**

ప్రతి ఏడాది ప్రభుత్వం అమలుచేస్తున్న వేట నిషేధం మత్స్యకారులు సక్రమంగా పాటించాలని జిల్లా మత్స్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ రెండు నెలలు చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి పెంపొందించే సమయమని వారు వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక మత్స్యకారుడు నిషేధాన్ని పాటించాలన్నారు. దీనిని కాదని వేటకు వెళితే మత్స్యసంపద తగ్గిపోతుందని, దీనివల్ల రానున్న రోజుల్లో మత్స్యకారులు ఆర్థికంగా ఇబ్బంది పడతారని వారు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా నిషేధాన్ని ఉల్లంఘించి సముద్రంపై వేటకు వెళితే చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# సమాజ శ్రేయస్సే సాహిత్యం లక్ష్యం : అరసం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సమాజ శ్రేయస్సే సాహిత్య లక్ష్యం అయి ఉండాలని, ప్రజాభ్యుదయమే అరసం లక్ష్యమని, విశ్వ శ్రేయస్సుకు సాహిత్యం అంకితం కావాలని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం బండారులంక వివిఎస్ఎం షాపింగ్ మాల్ వద్ద సంఘం జిల్లా తొలి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా గండి స్వామి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జెవిఎల్.నరసింహారావుతో పాటు 15 మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అరసం జిల్లా అధ్యక్షుడు పడాల వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభలో జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీవేత్తలు హాజరయ్యారు. సంఘం కన్వీనర్ గండి స్వామి ప్రసాద్ అతిథిలకు స్వాగతం పలికారు. అరసం రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, సంఘం సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవికుమార్, అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరత్‌చంద్ర జ్యోతిశ్రీ, రాష్ట్ర కార్యదర్శి బొల్లినేని నాగార్జున సాగర్ మాట్లాడారు. సాహిత్యం ప్రాధాన్యతను వివరించారు. జిల్లాకు చెందిన కవులు నేటి సామాజిక అంశాలపై కవితలను చదివి వినిపించారు. వారిని నిర్వాహకులు సత్కరించారు. అభ్యుదయ గీతాలు ఆలపించారు. ఉమ్మడి జిల్లాలోని సాహిత్య చారిత్ర నేపథ్యాన్ని వివరించారు. తొలుత మహనీయులు అంబేద్కర్, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు నివాళి అర్పించారు. ప్రజలను మేల్కొల్పేందుకు సాహితీవేత్తలంతా ఐక్యంగా కృషి చేయాలన్నారు. సాంస్కృతిక పురుజ్జీవనమే లక్ష్యంగా అరసం నూతన కమిటీ సభ్యులు ముందుకు సాగాలని కాంక్షించారు. సాహితీ సంఘాలు ఎన్ని ఉన్నా ప్రజాభ్యుదయ అంశాలతో పుస్తకాలను ప్రచురిస్తూ సభలు, సమావేశాలను నిర్వహించడంలో అరసం ముందున్నదన్నారు.


ముఖ్య అతిథులను సత్కరిస్తున్న అరసం సభ్యులు

**ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక**

సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గండి స్వామి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జె.వి.ఎల్.నరసింహారావును ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా ఊటకూరు సుబ్రమణ్య స్వామి, దాట్ల దేవదానం రాజు, డాక్టర్ చల్లా రవికుమార్, ఉపాధ్యక్షునిగా మాడా రాము, నేరేడుమిల్లి అబ్బులు, కార్యవర్గ సభ్యులుగా రాయుడు త్రినాథరావు, నల్లా నరసింహమూర్తి, బివివి.సత్యనారాయణ, పినిపే సత్యనారాయణ, గొర్రెల రాము, కవిశ్రీ నాగేంద్ర స్వామి, కాజా మొహిద్దీన్ కొండేపూడి వినయ్‌కుమార్, బి.సాంబమూర్తి, గిడ్డి ప్రకాశను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - కరప

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ టి.రామకృష్ణ వెల్లడించారు. మండలంలోని వలసపాకల గ్రామానికి వాసంశెట్టి లోవరాజు(35) కాకినాడ పోర్టులో మూటల కూలిగా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం పని ముగించుకుని మోటార్ వెహికల్‌పై ఇంటికి వస్తుండగా కరప గ్రామం శివారు స్మశానం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ యువకుడు తీవ్రంగా గాపడ్డాడు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. వైద్య సేవలందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



పుస్తకాల వ్యాన్

## పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి-మండపేట

పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుందని, పుస్తకాలు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఆభరణాలని పలువురు పుస్తక పఠన నిపుణులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సాహితి బుక్స్ హౌస్ సంచార పుస్తకాలయానికి పుస్తక పఠనదారులు పుస్తకాలను చదివేందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ మొబైల్ గ్రంథాలయంలో అన్ని పుస్తకాలూ అందుబాటులో ఉన్నాయన్నారు. ఒకరోజు పాటు ఈ గ్రంథాలయం ఇక్కడే ఉంటుందని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

## యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -అమలాపురం

అల్లవరం మండలం గోడిలంకలో యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అమలాపురం నియోజకవర్గ అధ్యక్షుడు కైల సుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడు గాలి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సోమాని వెంకటరమణ, జాయింట్ సెక్రెటరీ కోరశిఖ రామచంద్రరావు, ట్రెజరర్ గాలి సుబ్రమణ్యం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఈ కార్యవర్గాలను ఏర్పాటు చేసుకున్నట్టు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

## వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయం

ప్రజాశక్తి-అమలాపురం

వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమని మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం వైఎస్.జగన్‌పై హత్యాయత్నం అంటూ వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. సిఎం పర్యటనలో నాలుగుసార్లు పవర్ కట్ అయ్యిందని, ముఖ్యమంత్రి పర్యటనలో ఈ విధంగా నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే పోలీస్ ఉన్నతాధికారులను విధుల నుంచి తప్పించాలన్నారు. వైసిపి నాయకుడు అవుతు శ్రీధర్ రెడ్డి నాలుగు రోజుల్లో సంచలనం అవుతుందని చెప్పారని, ఆయనకు ముందుగా ఎలా తెలిసిందని, ప్రశ్నించారు. ఈ సమావేశంలో అల్లాడ స్వామినాయుడు, తిక్కిరెడ్డి నేతాజీ, కంచిపల్లి అబ్బులు, గారపాటి మార్తండ, తాళాబత్తుల అప్పలాచార్యులు, ఆవుపాటి గోపాలం, చేబ్రోలు నాగేశ్వరరావు పాల్గొన్నారు.


అగ్ని ప్రమాదంలో కాలిపోతున్న తాటాకు ఇళ్లు

# అగ్నిప్రమాదంలో మూడు ఇళ్లు దగ్ధం

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం గూడాలలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో మూడు కుటుంబాలు పూర్తిగా నిరాశ్రయులయ్యాయి. ఈ ప్రమాదంలో మూడు తాటాకిళ్లు దగ్ధం అవగా, పక్కనే ఉన్న ఒక బిల్డింగ్ పాక్షికంగా దెబ్బతింది. ఆకుల మంగతాయారుకు చెందిన ఇంటి పైకప్పు నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పక్కింట్లో నిద్రిస్తున్న దొడ్డా వెంకటేశ్వరరావు కుమార్తె రేవతి మంటలను గమనించి ఒక్కసారిగా కేకలు వేసి అందరినీ నిద్ర లేపడంతో మూడు కుటుంబాలకు చెందిన పది మంది ప్రాణాలతో బయటపడ్డారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో ఇళ్లల్లో ఉన్న ఐదు గ్యాస్ సిలిండర్లు పేలుపోయాయి. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.


**బాధితులకు మంత్రి విశ్వరూప్ పరామర్శ**

అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన వారి కుటుంబాలను మంత్రి పినిపే విశ్వరూప్ ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. మంత్రి వెంట వైసిపి నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఎంపిపి ఇళ్ల శేషగిరిరావు, జెడ్‌పిటిసి గౌతమ మహేష్, బాపూజీ, యల్లమెల్లి సుభాష్ చంద్రబోస్, నాతి శ్రీనివాస్, రుద్రరాజు నాని రాజు ఉన్నారు.

# ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌పై దాడి దారుణం

ప్రజాశక్తి-అమలాపురం, రామచంద్రపురం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌పై దాడి దారుణమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. బుధవారం అమలాపురంలో ఆయన స్వగృహం వద్ద మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో సరికావన్నారు. ప్రజల్లో జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈ రకమైన దాడులకు తెగబడుతున్నారని చెప్పారు. ఈ నెల 18న సిఎం జగన్ కోనసీమ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంసాని బుల్లి నాని, వైస్ చైర్మన్ రుద్రరాజు నానీ రాజు, మున్సిపల్ కౌన్సిలర్ చిట్టూరి పెదబాబు, కుడిపూడి భరత్ భూషణ్, తోట శ్రీను, చప్పిడి సతీష్ కుమార్, నక్కా సంపత్, తిరుకోటి సతీష్, బండారు సత్యనారాయణ, కర్రెల రమేష్ బాబు, చొల్లంగి రామ్మోహన్, ఈతకోట శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో సమావేశమైన మున్సిపల్ కౌన్సిలర్లు


అమలాపురంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

సిఎం వైఎస్.జగన్‌పై దాడిని రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్ఎ అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలోని విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ కలయిక సమావేశం వెంకటాయపాలెంలో ఆదివారం నిర్వహించారు. జనసేన ఎంపిటిసి కణితి వెంకటేశ్వరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌కు మద్దతు తెలపాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పోతాబత్తుల విజయకుమార్, నామా వెంకన్నబాబు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, తాళాబత్తుల అప్పలాచార్యులు, మాగంటి ఫణి ప్రకాష్ పాల్గొన్నారు.

## తనిఖీలపై ఎస్ఇబి అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ రవాణా, నాటు సారా అమ్మకాల నిరోధంపై ఎస్ఇబి అధికారులతో ఆదివారం జాయింట్ కమిషనర్ టి.నాగలక్ష్మి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలను గురించి ఎస్ఇబి ఎఎస్‌పి ఖాదర్ బాషా వివరించారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరించి విధులు నిర్వహించాలని నాగ లక్ష్మి సూచించారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, మద్యం, సారా, నగదు


అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్

అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి, నమోదు చేసిన కేసుల గురించి, సీజ్ చేసిన అక్రమ మద్యం గురించి, చెక్ పోస్టల వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీలు గురించి, ఇతర వివరాలను గురించి ఖాదర్ బాషా వివరించారు. జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ టి.నాగ లక్ష్మి మాట్లాడుతూ చెక్ పోస్టల వద్ద ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమంగా రవాణా జరిగే నగదు, మద్యాన్ని, ప్రజలను ప్రలోభాలకు గురి చెయ్యడానికి ఉపయోగించే బహుమతులు, వస్తువులను కట్టడి చెయ్యాలన్నారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఏదైనా సమస్యను గురించి సమాచారం అందుకున్న వెంటనే సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలక్షన్ సందర్భంగా పోలింగ్ జరిగే రోజుల్లో సిబ్బంది అనుసరించాల్సిన విషయాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కె.రాజ్యలక్ష్మి, అమరబాబు సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ హక్కుల దిక్సూచి అంబేద్కర్


**భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మానవ హక్కుల దిక్సూచి అని పలువురు కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వాడవాడలా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**అమలాపురం** పట్టణంలోని మద్దాలవారి పేటలో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పినిపే విశ్వరూప్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వైస్ చైర్మన్ రుద్రరాజు నానీరాజు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నాని, మున్సిపల్ కౌన్సిలర్లు గొవ్వాల రాజేష్, దొమ్మేటి రాము, కొల్లాటి దుర్గాబాయి, మంగళంపల్లి అంజిబాబు, కల్వకొలను ఉమ, తోరం గౌతమ్, అనంత్, యల్లమిల్లి రాజు, దొమ్మేటి రాము తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పుష్ప గుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని, విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశ రాజ్యాంగ రచనా సమయంలో పౌరులందరి సామాజిక, రాజకీయ సమానత్వం పట్ల విస్తృతమైన ఆమోదానికి ఆయన వీలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, కలెక్టరేట్ ఎఒ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, సెక్షన్ సూపరింటెండెంట్ పి.సుబ్రహ్మణ్యం కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

**కపిలేశ్వరపురం** కాలేరు దళితవాడలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మత్తాల మధుసూదన రావు అధ్యక్షతన నిర్వహించిన జయంతిలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదే ప్రసాదరావు మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ 1జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒలు, ఎంపిటిసిలు మండల పరిషత్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ లర్పించారు. పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ దాయం కావేరి శేఖర్ బాబు, పెయ్యల యాకోబు, నాతి చంద్రశేఖర్, బక్కి సతీష్, నాతి సురేష్, బక్కి వీర్రాజు పాల్గొన్నారు.


అమలాపురం కలెక్టరేట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

**ఆలమూరు** అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని స్థానిక న్యాయవాదులు కొనియాడారు. ఆలమూరు బార్ అసోసియేషన్‌లో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సలాది సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళుర్పించారు. మండలంలో పలుచోట్ల దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం వీరవెంకట సత్యనారాయణ మూర్తి, కెఎం.కృష్ణబాబు, కె.ధనరాజు, సంఘ జాయింట్ సెక్రెటరీ, కె.రాజశేఖర్, లాయర్లు వి.నవీన్ కుమార్, బూల మహాలక్ష్మి, వేమగిరి నరసింహమూర్తి, కె.ప్రసన్న, చల్లా సతీష్ పాల్గొన్నారు.

**ఆత్రేయపురం** మెర్లపాలెంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్ మెర్ల రాముతో పాటు పలువురు అంబేద్కర్ అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు.

**మండపేట** స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి.కొండ, కె.నరేంద్ర, వి.నాగేంద్రప్రసాద్, ఐ.వెంకటఅప్పారావు, ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు. ఇప్పనపాడు గ్రామంలో అంబేద్కర్ యువజన యూత్ ఆధ్వర్యంలో 1500 వందల మందికి అన్నదానం నిర్వహించారు. రూరల్ ఎస్ఐ చైతన్య కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మగ్గం రాంబాబు, యువ నాయకులు సాంబత్తుల జయబాబు, వీరుల జీవ, పశ్చిమ గంగరాజు, అంజనీకాంత్ కుమార్, సాంబత్తులు రాజు, తొండ సత్తిబాబు, మగ్గం నాని, గుంటూరు అప్పన్న, కొల్లపు గంగరాజు, నేతల సత్తిబాబు పాల్గొన్నారు.

**అల్లవరం** కోడూరుపాడులో మంత్రి పినిపే విశ్వరూప్, మొగళ్లమూరు, శిరగట్లపల్లిలో ఎంపీ చింతా అనురాధ, కోమరిగిపట్నం, గోడి గ్రామంలోని అంబేద్కర్ నగర్, బొమ్మి వారి పేటలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**అమలాపురం రూరల్** అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఉద్యమించాల్సిన సందర్భం దేశంలో నేడు నెలకొందని ఎపి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. ఈదరపల్లిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గౌతమ్ మాట్లాడారు. బిజెపి మూల సిద్ధాంతం భారత రాజ్యాంగానికి వ్యతిరేకమని కనుకనే రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ నాయకులు పదేపదే చెబుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఆరిఫ్, మాచవరం శివన్నారాయణ, ఎఐసిసి సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, వడ్డి నాగేశ్వరరావు, రాయుడు గంగాభవాని, కుడిపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


బండారులంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు చింత శంకర్‌మూర్తి, పిచ్చిక శ్యామ్, బొక్కా పార్థసారథి, మాడా మాధవి, బొట్టు పండు, పంచాయతీ కార్యదర్శి సూపర్ రాజు, గ్రామ పెద్దలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రామచంద్రపురం** వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ ద్రాక్షారామ సెంటర్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అబ్జర్వర్ శ్రీనివాస రాజు, పోలినాటి ప్రసాద్, దళిత సంఘం నాయకులు రేవు నాగేశ్వరరావు, సిహెచ్.దేవానందం, గుబ్బల శ్రీనివాసరావు, చల్లపూడి పట్టాభి, ఉపాధ్యాయ సంఘం నాయకులు చొప్పెల్ల వెంకన్న బాబు, కనికెళ్ల కృష్ణ పాల్గొన్నారు.

**మామిడికుదురు** వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ పాశర్లపూడి కొండాలమ్మ చింత సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేచి నివాళ లర్పించారు. మామిడికుదురు సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు అప్పనశ్రీ రామకృష్ణ ఆధ్వర్యంలో గెద్దం వెంకటేశ్వరరావు, నీతిపూడి బాల సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. లూటుకుర్రులో సర్పంచ్ అడబాల తాతకాపు, మామిడికుదురులో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, పాశర్లపూడిలో సర్పంచ్ కొనుకు ప్రేమ జ్యోతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేచి నివాళులరపించారు.

**ఉప్పలగుప్తం** మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలయోగి పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి జెడ్‌పిటిసి గెడ్డం సంపదరావు సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, వైసిపి మండల కార్యదర్శి పినిపే జయరాజు, ఎఎంసి డైరెక్టర్ చప్పిడి దుర్గారావు, పోతుమూడి కొండబాబు, పెయ్యల రమణ, యనమదల పల్లంరాజు పాల్గొన్నారు.

**ముమ్మిడివరం** రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకట రామి రెడ్డి అన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలు, మహిళలకు, కార్మికులకు ఎన్నో హక్కులను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బొజ్జా రమణశ్రీ, కాశి వెంకటాచారి, జనిపల్లి బాలకృష్ణ, పి.డేనియల్, వి.బాబాయ్, కె.రాము, ఎన్.శ్రీను, లక్ష్మణరావు పాల్గొన్నారు.


కపిలేశ్వరపురం మండలం కాలేరులో..


అమలాపురం రూరల్‌లో..


మండపేటలో నివాళులర్పిస్తున్న సిఐటియు నేతలు

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి


**-అప్పుడే ఆయనకు ఘనమైన నివాళి**
**-జయంతి వేడుకల్లో పలువురు పిలుపు**
**-వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు**

ప్రజాశక్తి - యంత్రాంగం

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పట్టణాలు, పల్లెలు అన్న తేడాలేకుండా జరిగిన ఈ వేడుకల్లో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, యువజన సంఘాల పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాజ్యాంగ రక్షణ, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమించడం ద్వారానే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కి నిజమైన నివాళి అని పలువురు పిలుపునిచ్చారు. కాకినాడ** స్థానిక ఇంద్రపాలెం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ జె.నివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో పుట్టిన ఎంతో మంది మహానుభావుల్లో అన్ని వర్గాలు, అన్ని కులాలకు ముఖ్యంగా మానవజాతి కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని ఆయన అన్నారు. ప్రస్తుత సమాజంలో ఏ ఒక్క రంగాన్ని తీసుకున్న ఆయన యొక్క ప్రత్యేక ముద్ర, ఆయన యొక్క ప్రత్యేకత మనకు స్పష్టంగా కనబడుతుం దన్నారు. ఒక వర్గం కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు కోసం ఆయన గొంతెత్తి పోరాడారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి డివి.రమణమూర్తి, హౌసింగ్ పీడీ ఎఎన్‌వి.సత్య నారాయణ, కమిషనర్ జె.వెంకట్రావు, డిపిఆర్ఒ డి.నాగార్జున, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్ పాల్గొన్నారు. అలాగే ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచనలు అత్యంత ప్రామాణికంగా రచించి బడుగు, బలహీన వర్గాల వారికి తగిన హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి సామాజిక వివక్షతను రూపుమాపే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (ఎఆర్) బి.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక కచేరిపేట, ఇంద్రపాలెం లాకుల వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు ప్రజా సంఘాల నాయకులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు అందించిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు ప్రభుత్వం అధీనంలో ఉంటేనే ప్రజలకు వాటి ఫలాలు దక్కుతాయని అంబేద్కర్ భావించారని నేటి పరిస్థితుల్లో వాటిని కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యం హక్కులు, స్వేచ్ఛ కనుమ రుగయ్యే పరిస్థితులు దాపురించాయని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కెఎస్. శ్రీనివాస్, జి.బేబీరాణి, సిఐటియు నాయకులు సిహెచ్.రాజ్‌కుమార్, సిహెచ్.పద్మ, ఐద్వా నాయకులు సిహెచ్.రమణి, కెవిపిఎస్ నాయకులు కె.సింహాచలం, బి.సురేష్, జి.సత్యానందం, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంజి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లాబత్తుల అప్పారావు, కటకంశెట్టి బాబి, మల్లిపూడి వీరు, పలివెల రవి అనంత కుమార్ పాల్గొన్నారు. **తాళ్ళరేవు** మండలంలో వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయంలో మండల అధ్యక్షులు విప్పర్తి శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ భవనంలో మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెయ్యల రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ మాట్లాడారు. సుంకరపాలెంలో విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, పూలే ప్రజా చైతన్య వేదిక అధ్యక్షులు చీకట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలోనూ, పటవల పంచాయతి రాఘవేంద్రపురంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు జరిగాయి. ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ప్రతాప్ నగర్, బాబా నగర్, తిమ్మరాజపురం, ఎం ఎల్ కె నగర్, పి.మల్లవరం పెదపేట, తదితరచోట్ల అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగింది. **కాజులూరు** మండ లంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చేదువాడ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. పలు వేడుకల్లో జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకట సుబ్బారావు, ఎంపిపి మాతా భారతి, దండంగి సరోజిని, కొండబాబు, రెడ్డి శేషారావు, తదితరులు పాల్గొన్నారు. **యు. కొత్తపల్లి** మండలంలోని వాకతిప్ప గ్రామంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎంపీ వంగా గీత పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కొత్తపల్లి, అమీనాబాద్, ఉప్పాడ గ్రామాల్లో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో దాకే సింహాచలం, ఎంపిపి కారే సుధా, వైస్ ఎంపిపిలు చెట్టుబత్తిన సురేష్ కుమార్, మాదిరెడ్డి దొరబాబు, వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లవరపు నాగ మల్లేశ్వరి,రాష్ట్ర వైసీపీ నాయకుడు రావు చిన్నారావు,సర్పంచ్ పాలాని దొరబాబు, ఎంపిటిసి సభ్యులు దాకే నాగమహేశ్వరి పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ, మండల పరిధిలోని పలు ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సి పల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు గడిగట్ల సత్తిబాబు, క్రాంతి కుమార్, నీలపాల సూరిబాబు, చింతల సత్యనారాయణ, వడ్డి సత్య నారాయణ పాల్గొన్నారు. డివిజనల్ రెవెన్యూ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ జె.సీతా రామారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక మున్సిపల్ సెంటర్, కొండయ్యపేట, పాత పెద్దాపురంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండయ్య పేటలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు, ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ముప్పన వీర్రాజు, కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు పాల్గొన్నారు. **అన్నవరం** మండలంలోని అన్నవరంలో అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ కిషోర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళిత నాయకులు దడాల సతీష్ రాజా, చిట్టిబాబు, తాటిపాక కృష్ణ, రాయి శ్రీనివాసు, బి.రవికుమార్ పాల్గొన్నారు. **రౌతులపూడి** మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్థానిక మార్కెట్ సెంటర్లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఇన్‌ఛార్జ్ ఎస్ఐ వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కోటనందూరు** ఎంపిపి లగుడు శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గరిసింగ్ శివలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ చింతకాయలు చినబాబు, కురుందాసు రాము , మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, తుని పట్టణంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి. సత్య నారాయణ పాల్గొన్నారు. **సామర్లకోట** పట్టణంలోని బ్రౌన్‌పేట, బలుసులపేట, కోదండరామపురం, ఇందిరా కాలనీ, నీలమ్మ చెరువు, పెన్షన్ లైన్, సీతారామ కాలనీ తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు జయంతి వేడుకలు జరిగాయి. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, డిటి ఆర్.శ్రీనివాసరావు, విద్యుత్ కార్యాలయంలో ఎడిఇ కొత్తపల్లి రాంబాబు, ఎఇ రమేష్, ఎల్ఐ లక్ష్మణరావు, రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ ఛైర్మన్ వూబా జాన్‌మోజెస్, డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర, తదితరులు పాల్గొన్నారు.అలాగే కెవిపిఎస్, సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బ్రౌన్ పేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాద్‌రావు, కెవిపిఎస్ నాయకులు విప్పర్తి కొండలరావు, రాఘవ మాస్టారు, కరణం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక రథాలపేటలో అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు, మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎస్.వర్మ, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కృష్ణంరాజు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్నవర్గాల పురోగతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటాలు అసామాన్యం అని అన్నారు. అనంతరం స్థానిక ఉప్పాడ బస్‌స్టాండ్ సెంటర్‌లో 'క్లీన్ పిఠాపురం - గ్రీన్ పిఠాపురం' కార్యక్రమం నిర్వహించారు. రోడ్డులను శుభ్రం చేశారు. రాబోయే రోజుల్లో పిఠాపురాన్ని 'క్లీన్-గ్రీన్'గా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జాతీయ మీడియా అధికార ప్రతినిధి అజయ్ కుమార్, డాక్టర్ పిల్లా శ్రీధర్, శ్రీనివాస్, సాయి చంద్రశేఖర్, శరత్ కుమార్, శ్రీనివాస్, రంగబాబు, సతీష్, రమ్య జ్యోతి, శిరీషా పాల్గొ న్నారు.మండలంలోని అగ్రహారం, రథాలపేట, కందరాడ గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీ వంగా గీత పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు, జిల్లా ఆధ్యక్షులు దారా వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు **కాకినాడ రూరల్** మండలంలోని వాకలపూడిలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ రూరల్ మండల కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు కాకినాడ రూరల్ కన్వీనర్ తొట్టిపూడి రాజా మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కి నిజమైన నివాళి అన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో భారత రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా అనేక చట్టాలు చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసం రైతు, కార్మిక, విద్యార్థులు, యువకులు, మహిళలు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, శ్రీహరి, డి సత్యనారాయణ, వాసంశెట్టి సత్తిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు, డాక్టర్ కె.వెంకటరమణ, అడబాల రత్న ప్రసాద్, రవిశంకర్ పట్నాయక్, రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. **కరప** కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకలలో కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీలక్ష్మి, జడ్‌పిటిసి వై.సుబ్బారావు, వైస్ ఎంపిపి భీమన్న, సర్పంచ్ సాదె ఆశాజ్యోతి, చిన్నం వెంకటేశ్వరరావు, ఎస్ఐ టి రామకృష్ణ, ఎంపిటిసి గంగాభవాని పాల్గొన్నారు. **గండేపల్లి** గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన జయంతి వేడుకల్లో గుర్రాల సత్యనారాయణ, పరిమి బాబు, వీర్రాజు తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అన్నదానం నిర్వహించారు.



కాకినాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు రాజశేఖర్, కెఎస్.శ్రీనివాస్, ఇతర నాయకులు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ నివాస్


కాకినాడ రూరల్‌లో సిపిఎం నాయకుల నివాళి


పెద్దాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి


పిఠాపురంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాగబాబు, వర్మ



మీడియాతో మాట్లాడుతున్న అన్బలగన్

## అన్నా డిఎంకె అభ్యర్థి ప్రచారం..

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లోక్ సభ స్థానానికి అన్నా డిఎంకె పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమిళ వేందన్ ఆదివారం యానాం కనకాలపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ కార్యదర్శి అన్బలగన్, యానాం కార్యదర్శి మంచాల సత్యసాయి కుమార్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుతగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎలక్ట్రిసిటీ ప్రైవేటీకరణకు సంబంధించి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందని, ఆ శాఖ వేలకోట్ల ఆస్థులను కారుచౌకగా ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఉచిత సైకిల్ పంపిణీ, ల్యాప్ టాప్‌ల పంపిణీకి సంబంధించి అవినీతికి పాల్పడిందని విమర్శించారు. ఆ అవినీతికి ఎవరు కారకులో వారే ప్రస్థుతం ఎన్ ఆర్.కాంగ్రెస్, బిజెపి కూటమి అభ్యర్థిగా ఉన్నారన్నారు. మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. అభ్యర్థి తమిళ వేందన్ మాట్లాడుతూ యానాం ప్రాంత అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక కార్యదర్శి మంచాల సత్య సాయి కుమార్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ అశోక్

## ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - యానాం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం యానాంలో వాడవాడలా ఘనంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లోనూ, గోపాల్ నగర్‌లోని అంబేద్కర్ విజ్ఞాన భవన్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే రమాబాయి నగర్, ఆదిఆంధ్ర పేట, అంబేద్కర్ నగర్, సిద్దార్థ నగర్, వికాస్ నగర్, భీమ్ నగర్, కనకాల పేట, దరియాలతిప్ప, ఫరంపేట, దొమ్మేటి పేట గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో పండు సిద్దార్థ్ కుమార్, సబ్బతి లోకేష్, కనకాల రాజు, కనకాల నరసింహమూర్తి ,భారతి మోహన్, కాకి నాగేశ్వరరావు, దంగుడుబియ్యం సత్యనారాయణ, పొనుగుమట్ల విష్ణుమూర్తి, నామాడి అప్పారావు, తిరుకోటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుని గుడి వద్ద మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల కృష్ణుడి గుడి వద్ద ఆదివారం శ్రీ హరి శంకరాచార్య వేద శాస్త్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి రహదారిలో వెళ్లే వారికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు చిట్టెం హరిగోపాలశర్మ మాట్లాడుతూ ప్రతి ఏడాది మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. ఆదివారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో 700 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొన్నారు

## 31వ వార్డులో దవులూరి ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక 31వ వార్డులో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాగా సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సానుభూతి కోసం గులకరాయి నాటకం

ప్రజాశక్తి - కరప, ఏలేశ్వరం



వైసిపి నిరసనలో ప్లేకార్డులను చూపుతున్న సత్యప్రభ

ఓట్ల కోసం జగన్ సానుభూతి నాటకాలకు మరోసారి తెరదించారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి ఎద్దేవా చేశారు. ఆదివారం మండలంలోని గొర్రిపూడి గ్రామంలో జనసేన పార్టీ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌కి మద్దతుగా మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుతో కలిసి పిల్లి దంపతులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు సానుభూతి కోసం గొడ్డలి వేటుతో వివేకానంద రెడ్డిని క్రూరంగా నరికి హత్య చేశారని, ఎన్నికల ముందు ఓట్ల కోసం కోడి కత్తి డ్రామా లాడించి దళిత యువకుడు శ్రీనును ఐదేళ్లు జైల్లో పెట్టించారని విమర్శించారు. నేడు గులక రాయి డ్రామాకు తెరదించారని అన్నారు. గులక రాయి దాడి జరిగిన పది నిమిషాలకే ప్లకార్డులతో చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆందోళన చేశారంటే ఇదంతా ఒక పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగిందనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం సందీప్, గండి వెంకటేశ్వరరావు, ఓలేటి సూర్యనారాయణ, భోగి రెడ్డి గంగాధర్, భోగిరెడ్డి కొండబాబు పాల్గొన్నారు. అలాగే ఏలేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ సిఎం జగన్‌పై గులక రాయి దాడి మరో జగన్ నాటకం అని అభివర్ణించారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన వైసిపి ఆడిన మరో కోడి కత్తి డ్రామా అని ఎద్దేవ చేశారు. గత ఎన్నికల ముందు ఆడిన కోడి కత్తి డ్రామా మాదిరిగా రాయి దాడి డ్రామాను చూసి ప్రజలు మోసపోరని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ప్రముఖ వైద్యులు సకిరెడ్డి విజయబాబు, వార్డ్ కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి పాల్గొన్నారు.

## సిఎంపై దాడికి వైసిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి - కోటనందూరు, గొల్లప్రోలు(పిఠాపురం)



తునిలో నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి శ్రేణులు

సిఎం జగన్‌పై శనివారం రాత్రి జరిగిన రాయి దాడికి నిరసనగా తుని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఏలూరు సుధారాణి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం తునిలోన గొల్లప్రోలు సెంటర్ నుంచి వైసిపి శ్రేణులు నల్ల జెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరము రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోడపాటి సతీష్, పోతల లక్ష్మణ్, రేలంగి రమణ గౌడ్, షేక్ క్వాజా, అనిశెట్టి సూరి శేఖర్ రెడ్డి, మాకినీడి బాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. స్థానిక మల్లవరం సెంటర్‌లో నల్లబ్యాడ్జ్‌లు ధరించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి నాగ లోవరాజు, బాబులు, చక్రి, రవి, ప్రసాద్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## పంద్రవాడలో టిడిపి జయహో బిసి

ప్రజాశక్తి - సామర్లకోట



సదస్సులో మాట్లాడుతున్న చినరాజప్ప

మండలంలోని పంద్రవాడ గ్రామంలో మండల స్థాయి జయహో బీసీ సమావేశం ఆదివారం జరిగింది. టిడిపి మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనుబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఆకునూరి సత్తిబాబుల అధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడారు.బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామని, పెన్షన్‌ను నెలకు రూ.4 వేలకు పెంచుతామని చెప్పారు. జగన్ పాలనలో 300 మందికి పైగా బిసిలు క్రూరంగా హత్యకు గురయ్యారని, బిసిలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని అన్నారు. బిసి సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. వైసిపి పాలనలో బిసి సబ్ ప్లాన్ నిధులు ర.75 వేల కోట్లను దారి మళ్లాయని అన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి సబ్ పఆలన్ నిధులు బిసిలకే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బిసిలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్‌ను వైసిపి ప్రభుత్వం 24కు కుదించిందని, తద్వారా బిసిలు రాజ్యాంగ పదవులను కోల్పోయారని తెలిపారు. కూటిమి అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్, నాయకులు విత్తనాల వెంకటరమణ, నరాల వెంకటరమణ, కొప్పిశెట్టి మన్నేశ్వరరావు, అనుబోయిన గోపాలరావు పాల్గొన్నారు.

## అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం



అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ ఉషారాణి

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియో గించుకోవడం ద్వారా నూరు శాతం పోలింగ్ సాధించాలని ఎంసిసి కన్వీనర్, ఎంపిడిఒ జి.ఉషారాణి అన్నారు. ఆదివారం మండలం లోని కాండ్రాకోట గ్రామంలో ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటర్లలో అవగాహన పెంచుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎలక్ట్రానిక్ ఓటింగ్ నియంత్రాల వినియోగం, యంత్రాలు పని విధానం తదితర అంశాలు ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శులు బషీర్, వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ

ప్రజాశక్తి - కాకినాడ



ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజల జీవన, రక్షణతోపాటు ప్రజల ఆర్థిక రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి రక్షణ కల్పిస్తున్న ఘనత అగ్నిమాపక సిబ్బందిదేనని కలెక్టర్ జె.నివాస్ అన్నారు. ఈ నెల 20వ తేదీ వరకూ నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న వారందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అగ్ని ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు, ఇతర విపత్తుల సంభవించినప్పుడు అగ్నిమాపక శాఖ చేసే కార్యక్రమాలు చాలా సాహసోపేతంగా ఉంటాయన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంమే కాకుండా ప్రజల ఆస్తులను కాపాడటం జరుగుతుందని తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు దానిని నివారించడం కంటే ప్రమాదం జరగకముందే ఎటువంటి విధి విధానాలు పాటించాలి, ప్రమాదాలు జరగకుండా ప్రజలు తిసుకోవాలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ అధికారి ఎన్.సురేందర్ ఆనంద్ తన సంవత్సరిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు, పిఠాపురం ఫైర్ ఆఫీసర్ డి.రామకృష్ణరాజు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక 23, 24, 25 వార్డుల్లో, మంగితుర్తి గ్రామంలో మాజీ ఎంఎల్ఎ వర్మ ఆధ్వర్యంలో పవన్ కళ్యాన్ విజయం కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు గాజు గ్లాస్ గుర్తుపై వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగన్‌పై దాడిని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దాడులు చేసి రాష్ట్ర ప్రజలలో భయందోళనలు సృష్టించడం చాలా దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో పోలిస్ వ్యవస్థ పని చేస్తుందా? లేదా? రాష్ట్ర డిజిపి సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూకాలమ్మ జాతరకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - పెద్దాపురం



యాత్రికులతో కిటకిటలాడుతున్న దేవాలయం

మండలం కాండ్రకోట గ్రామం లో 45 రోజులపాటు జరిగే నూకాలమ్మ జాతరకు ఆదివారం అధిక సంఖ్యలో యాత్రి కులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి తలాటం సూర్యనారాయణ, ధర్మకర్తల మండల ఛైర్మన్ గవరసాన వీరస్వామిల ఆధ్వర్యంలో యాత్రి కులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఎండలను దృష్టిలో పెట్టుకుని యాత్రికులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. యాత్రికుల పిల్లలకు సేవా సంఘాలవారు పాలు పంపిణీ చేశారు. సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఆదరణ చూడలేకే దాడులు: దవులూరి

ప్రజాశక్తి - సామర్లకోట

సిఎం జగన్‌కు వస్తున్న ఆదరణను చూడలేకే పచ్చ మూకలు రాళ్లతో దాడి చేశారని వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు. ఆదివారం స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ సిద్ధం కార్యక్రమంతో జగన్‌కు వస్తున్న ఆదరణను చూడలేకే టిడిపి నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు తెగబడుతున్నారని అన్నారు. ఎన్నికలలో గెలిస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా అధికారంలోకి రాగానే వైసిపి నాయకులను, జగన్‌ను ఇబ్బందులు పెడతామని చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలతోనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్ పెదపాటి అమ్మాజీ, రాష్ట్ర బిసి అయ్యర్క కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, వైసిపి రాష్ట్ర కార్మిక సంఘ నాయకుడు దవులూరి సుబ్బారావు పాల్గొన్నారు.

# హోరాహోరీగా అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

**పలు పార్టీల అభ్యర్థులు ఆదివారం ఆయా నియోజకవర్గాల్లో హోరాహోరీగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**రామచంద్రపురం** కె.గంగవరం మండలం కూళ్ల గ్రామంలో టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన గ్రామంలోని నాయకులు మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర, మాజీ సర్పంచ్ పెంకే గోవిందరాజు, పలువురు కార్యకర్తలు అభిమానులతో కలిసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రూపొందించిన సంక్షేమ పథకాలు గ్రామంలో వివరించి వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగర పంచాయితీ 12, 13వ వార్డుల్లో పలువురు టిడిపిలో చేరారు. వారికి సుబ్బరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, అర్ధాని శ్రీను, ములపర్తి బాలకృష్ణ, అడబాల సతీష్, దివి మహాలక్ష్మి, కుడిపూడి మల్లీశ్వరి, పెదపూడి రుక్మిణి, గిడ్డి రత్నశ్రీ, చిక్కాల అంజిబాబు పాల్గొన్నారు.

**మామిడికుదురు** గంటి పెదపూడి, ఊడిమూడి గ్రామాల్లో జనసేన పార్టీ పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలు వింటూ వాటిని పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ప్రచారం నిర్వహించారు.



కె.గంగవరం మండలంలో టిడిపి అభ్యర్థి సుభాష్ ప్రచారం

# వైసిపిలో భారీగా చేరికలు

**రాజమహేంద్రవరం :** వైసిపి అంటే పేదల పార్టీ అని ఎంపీ, వైసిపి సిటీ ఎంఎల్ఎ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. ఆదివారం నగరంలోని 50వ వార్డులో టిడిపి, జనసేన పార్టీల నుంచి భారీగా వైసిపిలో చేరారు. ఎంపీ భరత్ వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని చెప్పారు. టిడిపి నేతలు మేయర్లుగా, ఎంఎల్ఎలుగా, ఎంఎల్సిలుగా, ఎంపీలుగా పనిచేసి నగరానికి ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. అసలు ఎందుకు టిడిపికి ఓట్లు వేయాలని ప్రశ్నించారు. ఇదేమీ ఫ్యామిలీ ప్యాకేజీ కాదని, కుటుంబ పాలన కాదన్నారు.



రాజ్యాంగాన్ని ఆవిష్కరిస్తున్న జడ్జి, న్యాయవాదులు

## భారత రాజ్యాంగం పుస్తక ఆవిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

భారత రాజ్యాంగం పుస్తకాన్ని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. భారత పార్లమెంట్‌లోని ఒరిజినల్ రాజ్యాంగ పుస్తకాన్ని అడ్వకేట్ ఎంవిఎస్.సుబ్బారావు తీసుకువచ్చారు. దీన్ని రామచంద్రపురం కోర్టు జడ్జి కె.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు పిల్లి మురళీమోహన్, కార్యదర్శి సాయి ప్రసాద్, జడ్జి వెంకటేశ్వరరావు మాట్లాడారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడాలని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి తలమానికమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అ ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పినిపే రామకష్ణ, న్యాయవాదులు హరనాథ్ రెడ్డి, సత్యవేణి, భరత్ కుమార్, డివిఎస్ శర్మ, చిన్నం వీర్రెడ్డి, వినకోటి చంద్రరావు, గంగాధర్, సత్యనారాయణ, పాల్గొని ప్రసంగించారు.

# పుట్ట గొడుగుల్లా ఆర్ఒ ప్లాంట్లు

**- శుద్ధిజలం పేరుతో మాయాజాలం**
**- కనీస ప్రమాణాలు కరువు**
**- ప్రజారోగ్యంతో ఆటలు**

ప్రజాశక్తి- రాజోలు

ఎండలు మండుతున్నాయి.. గొంతు తడుపుకోవడానికి ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. డబ్బులు పెట్టి నీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి...ప్రజల అవసరాన్ని ఆసరా చేసుకుని కొందరు నీళ్ల దందాకు శ్రీకారం చుడుతున్నారు. ఇష్టారాజ్యంగా శుద్ధజల ప్లాంట్లను నెలకొల్పుతున్నారు. నిబంధనలకు తిలోదకాలిస్తూ మినరల్ వాటర్ పేరిట బోరు నీటిని అమ్ముతున్నారు. అందినకాడికి దండుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వ అనుమతులు లేకుండానే.. యథేచ్ఛగా ప్లాంట్లు నిర్వహిస్తున్నారు. ఏ వాడలో చూసినా వాటర్ ప్లాంట్ల దందా నడుస్తోంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండెర్డ్ (బిఐఎస్) అనుమతులు, ట్రేడ్ లైసెన్సులు పొందకుండా, జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖ అనుమతి లేకుండానే నీళ్ల వ్యాపారం సాగిస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 1 500 పైగా శుద్ధజలం ప్లాంట్లు నడుస్తున్నాయి. కేవలం 12 ప్లాంట్లకు మాత్రమే బిఐఎస్ అనుమతులు ఉన్నాయి. మిగిలినవన్నీ అనధికారికంగా కొనసాగుతున్నాయి. మున్సిపల్, జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖల మధ్య సమన్వయలోపం వారికి కలిసొస్తుంది.



వాటర్ క్యాన్లు

**మినరల్ వాటర్ పేరుతో...!**

మినరల్ వాటర్ పేరుతో కొందరు వ్యాపారులు మామూలు నీటిని సరఫరా చేసి అక్రమంగా డబ్బు సంపాదనకు తెరలేపారు. వేసవి కాలంలో మినరల్ వాటర్ (బోరు నీరు) ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. బోరు నీటికి కొన్ని రసాయనాలు కలిపి మినరల్ వాటర్ పేరుతో అమ్మకాలు జరుపుతున్నా పట్టించుకునే వారు లేరు. జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్ వ్యాపారులు బహిరంగంగా నీటిని విక్రయిస్తున్నారు. అయినా అధికారుల దృష్టికి రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో దాదాపు 80 వరకు ప్లాంట్లు ఉండగా, ఎక్కడా నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు.

**నిబంధనలు ఇవీ...!**

ఆధునిక యంత్రాల సహాయంతో నీటిని మూడు దశల్లో మినరల్ వాటర్‌గా తయారు చేయాల్సి ఉంటుంది. ముందుగా నీటిని క్లోరినేషన్ చేస్తారు. క్లోరినేషన్ చేసిన నీటిని ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడబోసి కార్బన్, మైక్రాన్ ఫిల్టర్ల ద్వారా శుభ్రం చేయాల్సి ఉంటుంది. తరవాత మరో కంపార్ట్‌మెంట్‌లోకి నీటిని పంపి అల్ట్రావైలెట్, ఓజోనైజేషన్ ప్రక్రియ ద్వారా ఎటువంటి సూక్ష్మక్రిములు లేకుండా మార్చాల్సి ఉంటుంది. చివరి దశలో ఆక్సిజన్ పంపడం ద్వారా ఆక్సీకరణ జరిపి రంగు, రుచి, వాసన లేకుండా శుద్ధి చేయాలి.



ఆర్ఒ ప్లాంటు

అనంతరం ప్రతి లీటర్ నీటిలో 75 ఎంఎల్ కాల్షియం, 35 ఎంజీ మెగ్నీషియం, 0.3 ఎంజీ ఐరన్ ఉండేలా చూడాలి. క్లోరైడ్ ఒక మిల్లీగ్రామ్ మించకుండా జాగ్రత్తలు వహించాలి. ఇలా తయరు చేసిన నీరు వారం రోజులలోపు వినియోగిం చాలి. ప్రతీ ఆర్ఒ ప్లాంట్‌లో ఆహార కల్తీ తనిఖీ భారత ప్రమాణ సంస్థ (ఐఎస్ఐ)లోని 145, 43 సెక్షన్‌ల కింద రిజిస్టర్ కావాలి. అయితే జిల్లాలో ఈ నిబంధనలన్నీ కాగితాలకే పరిమితం కావడం గమనార్హం. పెళ్లిళ్లు, ఇతర కార్యాలలో వాటర్‌క్యాన్‌ల వినియోగం పెరిగిపోవడంతో వ్యాపారులు బోరు నీటిని క్యాన్లలో నింపి అందులో కొన్ని రసాయనాలను కలిపి విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**కానరాని తనిఖీలు...!**

అక్రమ నీటి వ్యాపారం సంబంధిత అధికారులకు తెలిసినా తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. జిల్లాలో 400 పైచిలుకు మినరల్ వాటర్ ప్లాంట్లు, ఆర్ఒ ప్లాంట్ల పేరుతో నీటి విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక చిన్న గదిలో నిర్వాహకులు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్లాంట్లలో తయారు చేసిన నీటిని 20 లీటర్ల క్యాన్‌కు రూ.20, కూల్ వాటర్ అయితే రూ.40 చొప్పున విక్రయాలు జరుపుతున్నారు. నిబంధనల ప్రకారం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే సుమారు రూ.25 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు పెట్టుబడి అవసరం ఉంటుంది. చాలా మంది తక్కువ ఖర్చుతో నిబంధనలకు విరుద్ధంగా మినరల్ వాటర్, ఆర్ఒ ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ నీటి వ్యాపారం చేస్తున్నారు.

**అనారోగ్యాలకు మూలం...!**

అనారోగ్యాలకు ప్రధాన కారణం తాగునీరేనని వైద్యులు చెబుతుంటారు. కాచి, వడబోసి తాగమని సలహా ఇస్తుంటారు. అందుకు భిన్నంగా మినరల్ వాటర్ పేరుతో సాధారణ జలాన్ని ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చేరడం మూలంగా అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. మినరల్ వాటర్ పేరుతో జరుగుతున్న విక్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. టైఫాయిడ్, కామెర్లు, అతిసారం, కడుపు మంట, గొంతు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శేఖర్ కార్టూన్‌కు బహుమతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



విశాఖకు చెందిన నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూనిస్టు ఫోరమ్ సంస్థ నిర్వహించిన కార్టూన్ల పోటీల్లో నగరానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్ కార్టూన్‌కి ప్రత్యేక జ్యూరీ బహుమతి లభించింది. విజేతకు నగదు బహుమతిని అందించనున్నారు. ఈ నెల 14న విజయవాడలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ సాహిత్య వేదికపై జరిగే కార్యక్రమంలో ఆయనకు ఈ బహుమతి అందించనున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వార్షిక మరమ్మతుల నిమిత్తం మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలంగి, మోర్త, దమ్మెన్ను, వేలివెన్ను, కాల్దరి గ్రామాలలోని 11 కెవి పాలంగి - పాలంగి ఫీడర్, మోర్త - వేలివెన్ను ఫీడర్, వేలివెన్ను - వేలివెన్ను, ఫీడర్ల పరిధిలో ట్రీకటింగ్, విద్యుత్ లైన్ల మర్మమతుల పనులు చేపడతామన్నారు. ఈ కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

## సకుటుంబ సమేతంగా ప్రచారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. నిడదవోలు నియోజకవర్గ అభ్యర్థుల తరపున ప్రచారానికి ఆయా పార్టీల అభ్యర్థుల వారసులు రంగంలోకి దిగారు. దీనిలో భాగంగా ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు భార్య సుమలత, కుమారుడు వరుణ్‌సాయి కొన్ని రోజులుగా ఎంఎల్ఎతో పాటూ ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. ఇక జనసేన పార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్ స్థానికేతరుడు కావడంతో మిగిలిన అభ్యర్థులకంటే ప్రచారాన్ని కొద్దిగా ఎక్కువగానే చేయాల్సి ఆవశ్యకత ఏర్పడింది. దాని కారణంగా దుర్గేష్ తరపున ప్రచారం కోసం కుటుంబ సభ్యులు నియోజకవర్గానికి చేరుకున్నారు. దుర్గేష్ సోదరీమణులు అంజాల మీనాకుమారి, పల్లా అన్నపూర్ణమ్మ, కుమారుడు డాక్టర్ కృష్ణతేజ, కుమార్తె ఈలి రంగప్రియ, మేనకోడలు బండారు పద్మ గ్రామగ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంపీ అభ్యర్థులు వైసిపి నుంచి గూడూరి శ్రీనివాస్, బిజెపి నుంచి దగ్గుబాటి పురందేశ్వరి ఇంకా పూర్తిస్థాయిలో ప్రచారాన్ని నిర్వహించలేదు. గూడూరి శ్రీనివాస్ భార్య రాధిక అడపాదడపా ప్రచారంలో మెరుస్తున్నారు. ఒకవేళ వారసులు రంగంలోకి దిగాల్సి వస్తే పురందేశ్వరికి అనేక మంది సెలబ్రిటీలు ఉన్నారు. మరి ఆమెకు వారి మద్దతు ఎంతవరకు ఉంటుందో వేచి చూడాలి.

## తనిఖీల్లో రాగి వస్తువులు, చీరలు స్వాధీనం

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం పొట్టిలంక చెక్ పోస్ట్ వద్ద గురువారం తనిఖీల్లో భాగంగా బిల్లులు లేకుండా తీసుకొని వెళ్తున్న రూ.71వేల విలువచేసే రాగి వస్తువులు, అలాగే బిల్లులు లేకుండా తీసుకెళ్తున్న రూ.1.19లక్షల విలువచేసే 140 చీరలను స్వాధీనం చేసుకున్నట్లు కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు.స్వాధీనం చేసుకున్న సొత్తును ఎఫ్ఎస్‌టి టీమ్‌కు అప్పగించి నట్లు సీఐ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - పెరవలి

మండలం కానూరులో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల కానూరు హెడ్ క్వార్టర్ ఫీడర్ మరమ్మతులు, ట్రీ కట్టింగ్‌లో భాగంగా కానూరు, నడుపల్లి, నడుపల్లికోట, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు పరిసర గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 11:30 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపేయనునానమని ఇఇ బి.వీరభద్రరావు, ఎఇ దేవిడ్‌నిశ్చల్ తెలిపారు. వ్యవసాయ విద్యుత్‌కు ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకూ, మధ్యాహ్నం 11:30 నుండి సాయంత్రము 5:30 వరకు మార్పామన్నారు. పెరవలి 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఖండవల్లి, నల్లాకులవారిపాలెం, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. దీనికి సహకరించాలని వినియోగదారులను కోరారు.

# మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం

### సిపిఎం రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కాకినాడ

దేశ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే మతోన్మాద బిజెపిని అధికారంలోకి రాకుండా చేయడమే సిపిఎం లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎవి.నాగేశ్వరరావు అన్నారు. కాకినాడ సుందరయ్య భవన్‌లో సిపిఎం కాకినాడ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. ఇటీవల మతి చెందిన పలువురి నాయకులకు సంతాపం తెలియజేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపిని అధికారంలోకి రాకుండా చూడటం, పార్లమెంట్లో మార్క్సిస్టుల బలాన్ని పెంచుకోవడం లక్ష్యంగా పార్టీ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఒకపక్క బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన కూటమిని ఓడించడంతోపాటు, నిరంతరం బిజెపికి అంట కాగుతున్న నిరంకుశ వైసిపిని గద్దె దింపటమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తక్షణమే పార్టీ యూనిట్లను సమావేశపరిచి ఈ లక్ష్యాలను గ్రామస్థాయిలో తీసుకెళ్లడానికి కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ రక్షణ, రాష్ట్రాల హక్కులు, ప్రజాస్వామిక హక్కుల రక్షణకు ప్రజలంతా బిజెపిని ఓడించాలని సిపిఎం పిలిపిస్తుందన్నారు. ప్రజలపై భారాలు మోపి, అనేక రకాల పన్నులు వేసిన వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ రాష్ట్రంలో నిరంకుశత్వాన్ని పెంచిందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గంలో సిపిఎం గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కోట్ల కుమారిస్తున్న పాలక పార్టీలు, ప్రత్యామ్నాయ విధానాలతో, ప్రజా విరాళాలతో సిపిఎం ముందుకు వెళ్తుందని జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ తెలిపారు. ఎలక్టోరల్ బాండ్ల అవినీతి రొంపులోకి దిగకుండా ఎదిరించి, కోర్టులో పోరాడిన పార్టీ సిపిఎం అని తెలిపారు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, కులగణన చేపడతామన్నారు. దామాషా ప్రకారం నిధులు, రిజర్వేషన్లు అమలు చేస్తామని సిపిఎం ప్రకటించిందని తెలిపారు. సిపిఎం కేంద్ర కమిటీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లామని వారు తెలిపారు ఈ సమావేశంలో కెఎస్.శ్రీనివాస్, దువ్వా శేష బాబ్జి, కరణం ప్రసాద్, జి.బేబీరాణి, పలివెల వీరబాబు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, టి.ఈశ్వరరావు, కుంచె చిన్న, ఎస్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను బంధించిన జనసేన నాయకులు

### పంతం నానాజీపై క్రిమినల్ కేసు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

పుట్టినరోజు వేడుకలు జరుపుకొంటున్న వాలంటీర్లపై అమానుషంగా ప్రవర్తిస్తూ, నిర్బంధించి భయభ్రాంతులకు గురిచేసిన జనసేన అభ్యర్థి పంతం నానాజీపై క్రిమినల్ కేసు నమోదు చేశామని సర్పవరం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ రూరల్ రమణయ్యపేటలో వినాయక రియల్ ఎస్టేట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో వాలంటీర్లు సమావేశం నిర్వహిస్తున్నారనే సమాచారంతో జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ, ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అక్కడికి చేరుకొన్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు ఎన్నికల



అధికారులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, ఎంసిసి అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ ఒక వార్డు వాలంటీర్ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటున్నారు. స్వీట్స్, కూల్ డ్రింక్స్ మాత్రమే వారి వద్ద ఉన్నాయి. అయితే జనసేన నేతలు మాత్రం వారు డబ్బులు పంచుతున్నారంటూ , అదే కంపెనీలో రెండు గంటపాటు నిర్బంధించారు. తలుపులు తీయాలని ఎంత వేడుకున్నా వినలేదు. లోపల గర్భిణి ఉందని చెప్పినా పట్టించుకోలేదని ఇద్దరు వాలంటీర్లు సొమ్మసిల్లి పడిపోవడంతో చివరకు వారు తలుపు తీశారు. వాలంటీర్లపై అంత అనుమానం ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. వాలంటీర్లంతా ఒకచోట చేరితే ఎన్నికల కోసమేనా అని నిలదీశారు. గర్భిణి ఉందని చెప్పినా తలుపులు మూసి బంధించే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. జనసేన నేతల అమానుష ప్రవర్తనపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కూటమి నేతలపై విమర్శలు వెల్లువెత్తాయి.

## అంబేద్కర్ అందరివాడు

ప్రజాశక్తి - పిఠాపురం

అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడు అని పలువురు వక్తలు అన్నారు. గురువారం మల్లాం గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్‌పై రూపొందించిన 'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శన జరిగింది. సర్పంచ్ దాట్ల సూరిబాబు అంబేద్కర్ విగ్రహానికి, దళిత నాయకులు అయితాబత్తుల రామేశ్వరావు జ్యోతి రావు పూలే చిత్ర పటానికి, గుబ్బల రాజు, స్నేహ హాస్పిటల్ అధినేత జవహర్, కెఎస్ శ్రీనివాస్, కెఎంఎఆర్.ప్రసాద్, అంబేద్కర్ యువజన, కూలీ సంఘం నాయకులు, ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కూరకుల సింహాచలం అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడని ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన అందరివాడు అని, అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి యువత తప్పకుండా తెలుసుకోవాలన్నారు. ఆయన గొప్ప అధ్యయన శీలి అని, అన్ని రంగాల్లో పట్టు ఉందన్నారు. నేడు ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కులను హరిస్తున్నాయన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ఆయనను ఆదర్శంగా తీసుకుని వాటిని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా,



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రజా,దళిత సంఘాల నాయకులు

దళిత సంఘాల నాయకులు సూర్యనారాయణ, సతీష్, కె.కృష్ణారావు, కె.లచ్చుబాబు, జి.సన్యాసిరావు, డి.సత్తిబాబు, కె.లోవబాబు, ఆర్.దుర్గారావు, పి.చిన్ని, డి.శ్రీను, బి.నాగచక్రం పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావ్ ఫూలే జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. **రాజమహేంద్రవరం రూరల్** కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జెసి తేజ్ భరత్ ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పూలే చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. నేటి యువత ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకునే వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.భవానీప్రకాష్, బిసి సంక్షేమ అధికారి పి.రమేష్‌బాబు, సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్, గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా విద్యా అధికారి కె.వాసుదేవరావు, డ్వామా పీడీ ఎ.ముఖలింగం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న జెసి తేజ్‌భరత్, డిఆర్ఒ తదితరులు

రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ హాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిలో ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు ముఖ్యఅతిథిగాను, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్, ఉపాధ్యక్షురాలు నాగదేవర స్వర్ణపాప విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కొవ్వూరు రూరల్‌లో** లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి బొంతా శ్యామ్ రవిప్రకాష్ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. **చాగల్లులో** పూలే జయంతి సందర్భంగా మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్కొండపాడులో 15 కుటుంబాలకు బియ్యం అందించారు. బిసి నాయకులు కండ్రిక హరికృష్ణ, మల్లవరపు రామకృష్ణ, మట్టా సుబ్బారావు, అలజింగి శ్రీను పాల్గొన్నారు. **నిడదవోలులో** ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి ఎంఎల్ఎ జిఎస్.నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ కుమారుడు వరుణ్ సాయి, మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ ఛైర్మన్లు, పట్టణ కౌన్సిలర్స్, నాయకులు పాల్గొన్నారు. అలాగే పూలే విగ్రహానికి దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవుట్ సోర్సింగ్ స్టాఫ్ నర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గెడ్డం దయామణి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడి సుజ్ఞాన్ కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరంలో** బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో పూలే జయంతిని నిర్వహించారు. ఎస్ఐ వి.అప్పలరాజు మాట్లాడారు. పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షుడు పివి రాము, సభ్యులు గంగలకుర్తి సీతారామసాగర్, వేమూల వెంకట సత్యనారాయణ, వెలిగట్ల ప్రభువరం, కోన జయ, మారిశెట్టి నాగేశ్వరరావు, సరిదే ఉదయ్ కుమార్, వీరమళ్ళ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.